95 NEWS ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 | సంచిక 231

బుధవారం అక్టోబరు 22 2025 | పేజీలు 8 | వెల-5







# శత్రువుకు వణుకు పుట్టించే

## ‘తేలియాడే నగరం’.. ‘విక్రాంత్’ విశేషాలివే..!

దీపావళి పర్వదినాన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గోవా తీరంలోని విమాన వాహక నౌక ‘ఐఎన్ఎస్ విక్రాంత్’పై గడిపారు. యుద్ధ విమానాల టేకాఫ్‌లు చూస్తూ దేశభక్తి గీతాలు వింటూ నౌకాదళ సిబ్బందితో వేడుకలు చేసుకున్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన తొలి విమాన వాహక నౌక అయిన ‘విక్రాంత్ ’ను మూడేళ్ల క్రితం స్వయంగా ప్రధాని మోదీ నే నౌకాదళంలో ప్రవేశపెట్టారు. ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో పాక్‌కు నిద్ర లేని రాత్రులు మిగిల్చిన ఈ స్వదేశీ యుద్ధ నౌక సంగతులు తెలుసుకుందామా..!

### రూ.20వేల కోట్లతో అతిపెద్ద నౌక

భారత్ పూర్తిగా దేశీయంగా నిర్మించిన తొలి విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ . దేశం ఇప్పటివరకు నిర్మించిన అతిపెద్ద నౌక కూడా ఇదే కావడం విశేషం. దీనికోసం భారత ప్రభుత్వం రూ.20వేల కోట్లను ఖర్చు చేసింది.

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన ‘విక్రాంత్’ను 2022లో ప్రధాని మోదీ నేవీలోకి ప్రవేశపెట్టారు.

దీంతో విమాన వాహక నౌకలు నిర్మించగల సామర్థ్యం ఉన్న 6వ దేశంగా భారత్ నిలిచింది. అంతకంటే ముందు



అమెరికా, యూకే, రష్యా, ఫ్రాన్స్, చైనా ఈ జాబితాలో ఉన్నాయి.

### ఆ వార్ హీరో పేరు మీదుగా..

ప్రస్తుత విక్రాంత్‌కు పూర్వం భారత నౌకాదళంలో ఇదే పేరుతో ఒక విమాన వాహక నౌక ఉండేది. అది 1971 నాటి భారత్–పాక్ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది.

తూర్పు పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్)లోని చిట్టగాంగ్, కాక్స్ బజార్, ఖుల్నా వంటి నగరాలపై దాడి చేసింది. పాక్ నౌకాదళాన్ని దెబ్బతీయడంలో, తూర్పు పాకిస్థాన్‌కు సరఫరాలను అడ్డుకోవడంలో సాయపడింది.

ఆ విమాన వాహక నౌకకు నివాళిగానే ఈ స్వదేశీ యుద్ధ నౌకకు ‘ఐఎన్ఎస్ విక్రాంత్’ అని పేరు పెట్టారు. విక్రాంత్ అంటే ధైర్యవంతులు, విజయులని అర్థం.

### తేలియాడే నగరంలా..

ఈ నౌక 262 మీటర్ల పొడవు, 62 మీటర్ల వెడల్పుతో 43,000 టన్నుల బరువు ఉంది. ఇది గంటకు 28 నాట్స్ వేగంతో ఏకధాటిగా 7,500 నాటికల్ మైళ్లు ప్రయాణించగలదు.

దీన్ని సముద్రంపై తేలియాడే నగరంగా పిలుస్తారు. ఇందులో మొత్తం 2,400 కంపార్టుమెంట్లు నిర్మించారు. ఇక్కడ 1,600 మంది సిబ్బంది సౌకర్యవంతంగా ఉండొచ్చు. మహిళా ఆఫీసర్లకు ప్రత్యేక క్యాబిన్లు ఉన్నాయి.

### షాబాద్‌లో విషాదం.. సంపులో పడి చిన్నారి మృతి



2 లో

### జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి: కిషన్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి , కాంగ్రెస్ , మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు.

2లో



### కొత్తగా 7 ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

2 లో

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం



2 లో

దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం

జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం

అమరులను సంస్మరించుకోవడం మన విధి

అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ

నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే

ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం

సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి





పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు.

2లో

## ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే



విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం

సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక

పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి

2 లో

### ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్



2 లో

### ప్రారంభమైన సీసీఐ పత్తి కొనుగోలు



2 లో

### సుందర్ పిచాయ్ భారత్‌ను ఎంచుకున్నారు:



2 లో

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

మొదటిపేజీ తరువాయి
ఒటోబ్రెడా 76 ఎంఎం గన్స్, ఏకే-630 క్లోజిన్ ఆయుధ వ్యవస్థలు, ఆధునిక సెన్సర్లు ఇందులో ఉన్నాయి. శత్రు వైమానిక, క్షిపణి దాడులను తట్టుకునే బహుళ అంచెల రక్షణ వ్యవస్థ దీని సొంతం.అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది.సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం.ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

మొదటిపేజీ తరువాయి
ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి.



ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారనుకుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు
ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా 7 ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

మొదటిపేజీ తరువాయి
అమరావతి: రాష్ట్రంలో కొత్తగా 7 ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 232 దయాలసిస్ కేంద్రాలు పని చేస్తుండగా.. కొత్తగా రానున్న కేంద్రాలతో కలిపి వీటి సంఖ్య 239కి చేరుతుందన్నారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద కొత్త డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానుండగా.. ఒక్కొక్క కేంద్రంలో రూ.75 లక్షల విలువ చేసే రక్త శుద్ధి యంత్రాలు, పరికరాలు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. కొత్తగా విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, నెల్లూరు జిల్లా జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో రోజూ 3 సెషన్ల ద్వారా 15 మందికి రక్తశుద్ధి చేయనున్నారని వెల్లడించారు.

## సుందర్ పిచాయ్ భారత్‌ను ఎంచుకున్నారు: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి
ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏపీలో ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో తమిళనాడు శాసనసభలో చర్చ జరిగిన సంగతి తెలిసిందే. తమిళనాడుకి చెందిన సుందర్ పిచాయ్ సీఈవోగా ఉన్న గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించలేదని ప్రతిపక్షనేత ఒకరు ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఆయన భారత్‌ను ఎంచుకున్నారు' అని పోస్టు చేశారు. గూగుల్ ఏఐ హబ్ అంశాన్ని డీఎంకే, ఏఐఏడీఎంకే రాజకీయం చేస్తున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించవద్దంటూ పరోక్షంగా హితవు పలికారు.

# శత్రువుకు వణుకు పుట్టించే

మొదటిపేజీ తరువాయి
ఈ నౌకలో పూర్తిస్థాయి మెడికల్ కాంప్లెక్స్ ఉంది. 16 పడకల ఆసుపత్రి, ఫిజియోథెరపీ, ఐసీయూ, పరీక్షశాలలు కూడా ఉన్నాయి. 250 ట్యాంకర్ల ఇంధనాన్ని మోసుకెళ్లగలదు.

### ఒకేసారి 30 విమానాలు..

ఐఎన్ఎస్ విక్రాంత్ హ్యాంగర్ ప్రదేశం రెండు ఒలింపిక్ సైజ్ స్విమ్మింగ్ పూల్స్ అంత పెద్దగా ఉంటుంది. అందువల్ల ఈ నౌకపై 30 యుద్ధ విమానాలను సౌకర్యవంతంగా ఆపరేట్ చేయవచ్చు.
మిగ్-29కే ఫైటర్ జెట్‌లు, కమావ్-31, హెచ్ఆర్-60ఆర్ హెలికాప్టర్లు దీనిపై అందుబాటులో ఉంటాయి. 64 బరాక్ క్షిపణులు, శక్తిమంతమైన బ్రహ్మోస్ క్రూజ్ క్షిపణులను ఇది కలిగిఉంది.

# వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

## ప్రారంభమైన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం నుంచి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభయ్యాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ నోటిఫై చేసింది. ఈ నెల 24న నల్గొండ జిల్లాలో పలు సీసీఐ కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీం నెంబర్ 18005995779 ఏర్పాటు చేసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
బంజారాహిల్స్: సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల ప్రాణాలంటే లెక్కలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో బస్తీ దవాఖానాలను భారత రాష్ట్ర సమితి పరిశీలించింది. ఇందులో భాగంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బంజారాహిల్స్ గురుబ్రహ్మ నగర్‌లోని బస్తీ దవాఖానాకు వెళ్లారు. వైద్యురాలితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.
"ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. హైదరాబాద్ నగరం చెత్తా చెదారంతో నిండిపోయింది. ఉచితంగా వైద్య పరీక్షలు అందించే టీ-డయాగ్నోస్టిక్స్‌ను పక్కన పెట్టేశారు. బస్తీ దవాఖానాల వైద్యులకు 4 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. మేం చేపట్టిన టిమ్స్ ఆస్పత్రులను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. త్వరలో టిమ్స్ ఆస్పత్రుల వద్ద ధర్నా చేస్తాం" అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశారు."భారత రాష్ట్ర సమితి నుంచి గెలిచిన దానం ఏ పార్టీలో ఉన్నారో అందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్స్ జాబితాలో ఆయన పేరు చేర్చడం సిగ్గుచేటు. పార్టీ మారలేదంటూ స్పీకర్ వద్ద అబద్ధాలు చెబుతున్నారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ" అని విమర్శించారు.బస్తీ దవాఖానాల్లో కనీస వసతులు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అక్కడికి వెళ్లాలంటేనే పేదలు భయపడుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు భారీగా పేరుకుపోయాయని ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు.

## షాబాద్‌లో విషాదం.. సంపులో పడి చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి
షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో విషాదం చోటు చేసుకుంది. 18 నెలల చిన్నారి ఆడుకుంటూ సంపులో పడి ప్రాణాలు కోల్పోయింది. బోడంపహాడ్‌కు చెందిన మల్లేశ్, స్వాతిల కుమార్తె రక్షితను.. నానమ్మ వద్ద ఉంచి తల్లిదండ్రులిద్దరూ మంగళవారం కూలి పనులకు వెళ్లారు. ఎప్పటిలాగే ఆడుకుంటున్న చిన్నారి.. నిర్మాణంలో ఉన్న ఇంటి ముందు సంపులో పడిపోయింది. సమీపంలో గాలించినా కనిపించలేదు. చిన్నారి చేతిలో ఉన్న పెన్ను సంపులో కనిపించడంతో.. దిగి వెతకగా మృతదేహం లభ్యమైంది. సంపు పైకప్పు లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం..

## సురేఖ వివాదం ముగిసింది: టిపిసిసి చీఫ్

తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు.నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు




అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.. (

# తెలంగాణ సీడ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఝరాసంఘం మండల రైతులు

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన తెలంగాణ సీడ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తన ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి జిల్లా నుంచి ఇద్దరు రైతులు పాల్గొన్నారు సంగారెడ్డి జిల్లా నుండి ఝరసంఘం మండలం ఏ ఈ ఓ సంపత్ బొప్పనపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ రెడ్డి మరియు కక్కర్ వాడ గ్రామానికి చెందిన రైతు గోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది సమావేశంలో తెలంగాణ రైతులతో మాట్లాడుతూ తెలంగాణ సీడ్స్ శనగలు




నల్ల కుసుమను తెల్ల కుసుమను 50 శాతం సబ్సిడీ కింద రైతులకు అందజేయాలని పేర్కొన్నారు సమావేశంలో మరియు రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు అలాగే పత్తి రైతులకు త్వరలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కపాస్ వెబ్సైట్ ద్వారా సిసిఐ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే ఎక్కడ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది . కార్యక్రమంలో ప్రతి జిల్లా నుంచి ఇద్దరు రైతుల చొప్పున కార్యక్రమంలో పాల్గొన్నారు

# పోలీసుల మెరుపు దాడి..! పట్టుబడ్డ పేకాట రాయుళ్లు..!






**- జెడ్ స్పీడులో పేకాట రాయుళ్లు పట్టుకున్న సబ్-ఇన్స్పెక్టర్ నరేష్.**

జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల పరిధిలో ని సజ్జాపూర్ , పైడిగుమ్మల్, మానియర్ పల్లి గ్రామాలలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కోహిర్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ల బృందంతో తనిఖీలు నిర్వహించగా సజ్జాపురంలో, పైడిగుమ్మల్,మానియర్ పల్లి ,గ్రామలలో మొత్తం 17 మంది పేకాట రాయుళ్లను అదుపులో తీసుకున్నరు.కోహిర్ ఎస్సై. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆయా గ్రామాలలో పేకాటలో రాయుళ్ల భరతం పట్టారు వారి నుండి స్వాధీనం చేసుకున్న సొమ్ము మొత్తం సజ్జాపురంలో రెండు వేయిల మూడు వందల పది రూపాయలు (2310) ,పైడిగుమ్మల్ గ్రామం లో ఐదు వేయిల ఆరు వందల ఎనభై రూపాయలు (5680),మానియర్ పల్లి గ్రామం లో నాలుగు వేయిల రెండు వందల పది రూపాయలు,మొత్తం పన్నెండు వేయిల రెండు వందల రూపాయలు, సొమ్మును స్వాధీనం చేసుకున్నారు అలాగే సెల్ ఫోన్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. కోహిర్ మండలంలో చుట్టుపక్కల గ్రామాలలో జూదం ఆడినట్లయితే తమకు సమాచారం ఇవ్వగలరని అన్నారు. పేకాట ఆడినట్లయితే వారి పైన చట్టరీత్యా నేరం కింద తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌తో జాగ్రత్త: సజ్జనార్

మీ పిల్లల పేర్లు చెప్పి, వారు ఏడుస్తున్న శబ్దాన్ని మీకు వినిపించే అవకాశం ఉందన్న సజ్జనార్ మానసిక ఆందోళనకు గురై భయపడవద్దని విజ్ఞపి అత్యాశ, భయం... ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంలా మారుతున్నాయని వ్యాఖ్య మీ పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే నకిలీ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరిక జారీ చేశారు. మీ పిల్లల పేర్లను చెప్పి, వారు ఏడుస్తున్న శబ్దాన్ని మీకు వినిపిస్తే మానసికంగా ఆందోళనకు గురై భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. అత్యాశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని ఆయన అన్నారు. మీ పిల్లలు, బంధువుల వ్యక్తిగత విషయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని సూచించారు. బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సజ్జనార్ సూచన చేశారు. ఈ మేరకు హెల్ప్ లైన్ నెంబర్‌ను పంచుకున్నారు. హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని, లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ http://cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం




**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు**

వారసుగూడ. లో హెూమియోపతి సూపర్ స్పెషాలిటీ క్లినిక్ డాక్టర్ రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉచిత వైద్య శిభిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్లు శ్రీమతి డాక్టర్ శ్యామల హేమ కంది శైలజ కంది నారాయణ మరియు క్లినిక్ సభ్యులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## దీపావళి వేళ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలి..

**పండుగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి..**
**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునేది వెలుగుల దీపావళి పండుగ..**
**మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**
**ప్రజలకు. కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు. మాజీ ప్రజా ప్రతినిధుల కు దీపావళి శుభాకాంక్షలు**

**95 న్యూస్ /అక్టోబర్ 21/**



కేశంపేట్: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగ దీపావళినీ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఆకాంక్షించారు.అలాగే కాంగ్రెస్ నాయకుల కు మాజీ ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర ప్రజలందరికీ.నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ

దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, పర్యావరణ హితంగా చిన్నా పెద్దలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని అభిలషించారు. దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ దీపావళి పండుగ వెలుగులు మన రాష్ట్రానికి మరింత వెలుగులు తెచ్చేలా, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రగతి పథంలో ఒక మోడల్ గా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పేద ప్రజలంతా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఈ పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రభుత్వ నిబంధన పాటిస్తూ టపాసులు కాల్చాలని సూచించారు. ప్రజలందరిపై లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఇంట సౌభాగ్యం, సంపదలు వెల్లువిరియాలని విశాల శ్రావణ్ రెడ్డి ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక వెంకటస్వామిని కలిసిన అపోలో కార్మికులు

**95న్యూస్ చేగుంట ప్రతినిధి అక్టోబర్ 21**



చేగుంట మండలం వడియారం గ్రామంలో అపోలో పరిశ్రమ కార్మికులు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అక్రమ బదిలీల పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ అపోలో పరిశ్రమ కార్మికులు విన్నవించడం జరిగింది,దానికి మంత్రి సానుకూలంగా స్పందించి తొందరగా సమస్యను పరిష్కరించాలని చెప్పారు. మంత్రిని కలిసినవాళ్లలో బిఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి,అపోలో యూనియన్ జనరల్ సెక్రటరీ కుల్ల నర్సింలు, కోశాధికారి కుంట రాజ్ కుమార్,మిరుదొడ్డి కుమార్, చవాన్ సురేష్, నవీన్ యాదవ్,శ్రీనివాస్,పెద్దకృష్ణ, సునీల్ పాస్వాన్. తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఇసుక టోకెన్లు పంపిణీ

**95న్యూస్ చేగుంట ప్రతినిధి అక్టోబర్ 21,**



చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఉచితంగాఇసుక టోకెన్లను ఎంపీడీవో చిన్నారెడ్డి, గృహనిర్మాణ శాఖ ఏఈ రియాజొద్దీన్, పిఎస్ సిఎస్ చైర్మన్ మ్యాకల పరమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో రుక్మాపూర్ గ్రామానికి చెందిన 18 మంది ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులకు రెండు ట్రాక్టర్ల చొప్పున టోకెన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు మాసాయిపేట మండలం లోని హల్దీ వాగు నుంచి తీసుకెళ్లడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు.

# దీపావళి పూజలు పాల్గొన్న ఉజ్వల్ రెడ్డి హనుమంతరావు పాటల్

జరా సంఘం మండలం కేంద్రంలో దీపావళి సందర్భంగా అభిలాష్ రెడ్డి (AR) collection బట్టల షాపులో లక్ష్మీ పూజ నిర్వహించడం జరిగింది పూజా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి మాచునూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ముల్తాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గురుకులంలో సీట్లకోసం ప్రవేశాలు

జిల్లాలోని అన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో, 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గల ఖాళీలను భర్తీ చేసేందుకు, దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇస్నాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల, ప్రధానోపాధ్యా యురాలు, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల డీసీఒ ఎం.జయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు ఇస్నాపూర్, చిట్కూల్, రంజోల్, రాయికోడ్, అందోల్ గురుకుల పాఠశాలలు, బాలురకు హత్నూర, నల్లవాగు, నారాయణఖేడ్, సింగూరు, కొండాపూర్, న్యాల్కల్ పాఠశాలల్లో అవకాశం ఉన్నందున ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్నవారు, ప్రవేశ పరీక్ష రాసినవారు. పరీక్ష రాయని వారు, ఆసక్తిగల వారందరు తమ దరఖాస్తులను ఇస్నాపూర్ బాలికల పాఠశాలలో ఈ నెల 22వ తారీఖు ( మంగళవారం ) మధ్యాహ్నంలోపు సమర్పించ వలసిం దిగా కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు

# బీఏఎస్ స్కూల్ ఫీజులు విడుదల చేయాలి : ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్, రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉంచిన రూ.200 కోట్ల బీఏఎస్ పథకం ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ బకాయిలు విడుదల చేయకపోవడంతో సుమారు 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలల్లో వారిని తరగతులకు అనుమతించడం లేదని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే చర్యలు తీసుకొని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# సంగారెడ్డి జిల్లాపాటలతో ప్రజలను చైతన్య మంత్రులు చేస్తాం

సంగారెడ్డిలోని సంఘ భవనంలో మంగళవారం జరిగిన పట్టణ ప్రథమ మహాసభలో జిల్లా కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ, పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రజానాట్యమండలి కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా పోరాటాల సారధిగా పిఎన్ఎం పనిచేస్తుందని, సంగారెడ్డిలో సాంస్కృతిక ఆడిటోరియం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కళాకారులు పాల్గొన్నారు.



# గోవింద్ పూర్ లో NSS స్పెషల్ క్యాంప్ ముగింపు




ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జహీరాబాద్ ఆధ్వర్యంలో ఏడు రోజుల NSS స్పెషల్ క్యాంప్ యూనిట్ - 3 ముగింపు కార్యక్రమం గోవింద్ పూర్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరహరి మూర్తి విద్యార్థులకు సమాజంలోని సమస్యలను తెలుసుకోవడానికి క్యాంపు అవసరాన్ని నొక్కి చెప్పారు. MPDO మహిందర్ రెడ్డి సమాజ సేవలో యువత భాగస్వామ్యం ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయుడు దేవి సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి సరస్వతి, శివశంకర్ సర్ కూడా హాజరై స్వచ్ఛంద సేవకులను ప్రోత్సహించారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తలిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవు

**- వారు ఎంతటి వారైనా సహించేది లేదు.**

**- అక్రమ వ్యాపారాన్ని అడ్డుకట్టడ మే తమ ఉద్దేశం**

**- అక్రమ పుష్క వ్యాపారంపై ఉక్కు పాదం వేస్తాం**

**- పుల్కల్ ఎమ్మార్వో వంశీకృష్ణ**

పుల్కల్ మండలంలో పలు గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ భూములనుంచి రాత్రి పగలు తేడా లేకుండా కొందరు దళారులు భార్య ఎత్తున ఇసుక రవాణాల్లో తరలిస్తున్నారు అట్టి విషయాన్ని స్థానిక పుల్కల్ తాసిల్దారు ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన మాట్లాడుతూ వారు ఎంతటి వారైనా ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదని ఆయన అన్నారు అంతే కాకుండా పుల్కల్ మండల పరిధిలోని ఇసోజిపేట కోడూరు. మిన్పూర్ . తాండ లక్ష్మి సాగర్ గ్రామాల్లో ఉన్న వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ అట్టి భూముల్లో నుంచి కొందరు దళారులు కలిసి రాత్రి పగలుతేడా లేకుండా ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా ఇసుకను అక్రమంగా విక్రయించి అధిక లాభాలు పొందడంతో పాటు అట్టి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వెదజల్లుతుంది ఒక్కో డాక్టర్కు 6000 నుండి 8 వేల వరకు ఇతర గ్రామీణ ప్రజలకు విక్రయించి అధిక లాభాలు పొందుతున్నారు కావున ఇప్పటికైనా అట్టి దళాలు అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని పుల్కల్ ఎమ్మార్వో అన్నారు లేని ఎడల అట్టి అక్రమ ఇసుక వ్యాపారస్తులపై కఠిన చల్లులు తీసుకోవడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేసి అట్టి వాహనాలను



స్వాధీనం చేసుకుంటామని పుల్కల్ ఎమ్మార్వో అన్నారు కావున ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని నిలిపివేసి భూగర్భ జలాలను పెంచే విధంగా ప్రయత్నించాలన్నారు లేని యెడల తమ మండలంలో ఉన్న ఫారెస్ట్ లో ఏ ఒక్కరు కూడా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండ..ఇసుకను తరలిస్తే వారిపై చర్ల తో పాటు కేసులు నమోదు చేసి వారి వాహనాలను అదుపులోకి తీసుకొని జోగిపేట పట్టణంలో ఉన్న సబ్ కోర్టులో అట్టి వాహనాలను మరియు వాహనదారుల యజమానులపై కేసులు నమోదు చేస్తామని పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ అన్నారు కావున ఇప్పటికైనా అక్రమ ఇసుక వ్యాపారస్తులు తన వ్యాపారాన్ని నిలిపివేయాలని వారు అన్నారు లేనియలేదా వారిపై చట్ట రిత్య చర్యలు తప్పవని వారు అన్నారు

# దీపావళి వ్యర్థాలతో నారాయణఖేడ్ మున్సిపాలిటీకి రెట్టింపు పనిభారం

దీపావళి పండుగ సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో టపాసులు కాల్చడంతో, దుకాణాల వద్ద, రోడ్లపై భారీగా వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పనిభారం రెట్టింపైంది. సాధారణ రోజుల కంటే ఎక్కువ చెత్త ఉండటంతో, కార్మికులు ఉదయం 3 గంటల నుంచే విధుల్లోకి వచ్చి చెత్తను తొలగిస్తున్నారు. రాబోయే 8 రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని, మధ్యాహ్నం 2 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని వారు తెలిపారు.



# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్. .. విజేతలకు ట్రోఫీ బహుకరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




జిల్లా స్టాఫ్ రిపోర్టర్. కంది మండలం ఇంద్రకరణ్ గ్రామ శివారులోని క్రికెట్ మైదానంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరయ్యారు. టోర్నమెంట్లో పాల్గొన్న అన్ని జట్ల ఆటతీరును అభినందిస్తూ, విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన గేమ్ చేంజర్ టీం విజతలు గా నిలిచారు. ..వారికి రూ. 33వేల నగదు ట్రోపి అందజేశారు. రన్నరప్ గా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన అంబేద్కర్ టీం నిలిచింది. ..వారికి రూ. 22 వేల నగదు ట్రోపి అందజేశారు. ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ౹ క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. యువత తమ ప్రతిభను చూపేందుకు ఇలాంటి టోర్నమెంట్లు వేదికగా నిలుస్తాయని, క్రీడలను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు...అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా విజేత జట్టుకు ట్రోఫీ అందజేయడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ విజయవంతం కావడంలో నిర్వాహకులు కృషి చేయడాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు.

# పేకాట రాయుళ్లపై మెరుపు దాడి

ఝరాసంఘం మండలం, సాయంత్రం ఐదు గంటల సమయంలో నర్సాపూర్ గ్రామం నందు హనుమాన్ టెంపుల్ వద్ద సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక DCMలో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నేను మరియు నా యొక్క సిబ్బంది అక్కడికి వెళ్లి రైడ్ చేయగా ఆరుగురు వ్యక్తులు ఆడుతున్నారు వారి వద్ద నుండి పేక ముక్కలు మరియు 5645/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని వారి పైన కేసు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.కావున పత్రికా మిత్రులకు తెలియజేయునది ఏమనగా దీపావళి సందర్భంగా జరాసంగం మండలంలో ఏ గ్రామంలో కూడా పేకాట ఆడవద్దని తెలుపవలసిందిగా కోరుచున్నాను. ఒకవేళ ఆడినచో వారి పైన కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలుపవలసిందిగా కోరుచున్నాము



# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్. .. విజేతలకు ట్రోఫీ బహుకరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ .

కంది మండలం ఇంద్రకరణ్ గ్రామ శివారులోని క్రికెట్ మైదానంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ . హాజరయ్యారు. టోర్నమెంట్లో పాల్గొన్న అన్ని జట్ల ఆటతీరును అభినందిస్తూ, విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన గేమ్ చేంజర్ టీం విజతలు గా నిలిచారు. ..వారికి రూ. 33వేల నగదు ట్రోపి అందజేశారు. రన్నరప్ గా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన అంబేద్కర్ టీం నిలిచింది. ..వారికి రూ. 22 వేల నగదు ట్రోపి అందజేశారు. ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ . మాట్లాడుతూ ౹ క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. యువత తమ ప్రతిభను చూపేందుకు ఇలాంటి టోర్నమెంట్లు వేదికగా నిలుస్తాయని, క్రీడలను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు...అనంతరం ఎమ్మెల్యే గారి చేతులమీదుగా విజేత జట్టుకు ట్రోఫీ అందజేయడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ విజయవంతం కావడంలో నిర్వాహకులు కృషి చేయడాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు.



# ఘనంగా జగిత్యాల లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు :

**పోలీస్ అమర వీరుల త్యాగాలు సేవలు మరువలేనివి : ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ :**



జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు హాజరై విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పి అశోక్ కుమార్ లు మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం పోలీసులు నిరంతరం నిర్విరామంగా పనిచేస్తున్నారని విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు పోలీసులు పాల్గొన్నారు

# 'పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి'.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి, పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని మండల విద్యాధికారి శంకర్ సూచించారు. మంగళవారం ఆయన పుల్కల్ మండలం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కనీస సామర్థ్యాలను పరిశీలించాలని కోరారు. ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు.



# సంగారెడ్డి జిల్లాపోలీసుల త్యాగాలు చిరస్మరణీయం'



విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని కలెక్టర్ పి. ప్రవీణ్య అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఎస్పీ పరితోష్ పంకజ్తో కలిసి అమరవీరుల స్తూపానికి నివాళు లర్పించారు. పోలీసుల సేవలకు వెలకట్టలేమని, వారి ప్రాణ త్యాగంతోనే నేడు మనం సురక్షితంగా ఉండగలుగుతున్నామని కలెక్టర్ కొనియాడారు.

# సంగారెడ్డి జిల్లాఈనెల 25న దివ్యాంగుల జాతీయ సదస్సు.

దివ్యాంగుల - విద్య - ఉపాధి సంక్షేమం- సాధికారత అంశంపై ఈనెల 25న ఈనెల 25న దివ్యాంగుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి అడివయ్య మంగళవారం తెలిపారు.
హైదరాబాద్లోని కమలా నగర్లో ఉన్న భాస్కరరావు భవన్లో 25న ఉదయం 11 గంటలకు జాతీయ సదస్సు జరుగుతుందని, దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# నవంబర్ 19న చీరల పంపిణీ!




మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీకి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న 'ఇందిరా మహిళా శక్తి' పేరుతో వీటిని పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. బతుకమ్మ పండగకే చీరలు ఇవ్వాల్సి ఉండగా అవి సిద్ధం కాకపోవడంతో వాయిదా పడింది. నవంబర్ 15 నాటికి తయారీ పూర్తిచేసి 19న పంచాలని భావిస్తోంది.

# తెలంగాణ సరిహద్దు వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు



నిర్వహించింది. కామారెడ్డి జిల్లా సలాబత్‌పూర్, సంగారెడ్డి జిల్లా చిరాగ్‌పల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వద్ద చెక్‌పోస్టులపై శనివారం అర్ధరాత్రి నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. చెక్‌పోస్టుల్లో నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాల నుంచి ప్రైవేట్ సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ దాడులు జరిపింది.

# ఎంపీ వద్దిరాజును ఆహ్వానించిన శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ప్రముఖులు



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ప్రముఖులు ఎన్.నరేంద్ర బాబు,వై.మల్లికార్జున రావు,వై.ప్రవీణ్ కుమార్,నీ.నాగ మోహనరావులు మంగళవారం కలిసి తాము జరిపే వనభోజన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.కార్తీక మాసం సందర్భంగా బీహెచ్ఇఎల్ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 26వతేదీన సేవాసమితి ఆధ్వర్యాన 59వ వనభోజన మహోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఎంపీ రవిచంద్రకు వారు వివరించారు.ఈ మహోత్సవానికి పటాన్ చెరు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు,ఆ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాపులు,బలిజలు,మున్నూరు కాపులు,ఒంటరి,తెలగ, తూర్పు కాపులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.

# వేములవాడ, కొండగట్టు, ధర్మపురి క్షేత్రాలను కుటుంబ సమేతంగా దర్శించుకున్న డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**- అక్షర జ్యోతి మీడియా ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాసగౌడ్, సిరిసిల్ల రాజన్న జిల్లా నాయకులు తీగల మల్లికార్జున గౌడ్**

వేములవాడ, కొండగట్టు,ధర్మపురి / ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన వేములవాడ కొండగట్టు ధర్మపురి క్షేత్రాలను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారితో ఆలయ పూజారులు ఆశీర్వచనాలతో ప్రత్యేక పూజలు చేయించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఆధ్వర్యంలో అక్షర జ్యోతి మీడియాను ప్రారంభించిన సందర్భంగా కుటుంబ సమేతంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులకు సిరిసిల్ల రాజన్న జిల్లా నాయకులు తీగల మల్లికార్జున గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మీనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గుగ్గిళ్ళ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్, మల్యాల మండల అధ్యక్షులు బొమ్మకంటి మహేశ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు కర్నూజ చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు వంగాల రమేష్, ధర్మపురి మండల అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త గుడ్ల రవీందర్, నాయకులు ఆలయ ధర్మకర్త శ్రీధర్ తదితరులు స్వాగతించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల



రాజన్న జిల్లాకు చెందిన పలు ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యతో పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. వేములవాడలో జిల్లా నాయకులు మల్లికార్జున గౌడ్ కుటుంబ సభ్యులు, కొండగట్టులో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు రాష్ట్ర అధ్యక్షుల కుటుంబాన్ని తమ నివాసానికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ తమ పర్యటనను ఆహ్వానించి, ఆదరించిన ఎన్ హెచ్ ఆర్ సి జగిత్యాల సిరిసిల్ల జిల్లా కమిటీల కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామపంచాయతీలలో అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు

**- 1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ డూప్లెస్ బిల్డింగ్ నిర్మాణం.**
**- పరిమిషన్ లేని డూప్లెక్స్ బిల్డింగ్ కి కరెంటు ఎక్కడిది...?**
**- ఒక్క ఇసుక కూపన్ లేకుండా అక్రమ డూప్లెక్స్ నిర్మాణం**
**- నోటీసులు ఇచ్చామంటూ అండగా పంచాయతీ అధికారులు**
**- పంచాయతీ సిబ్బందితో పత్రిక విలేకరులు తెలియజేసిన గానిఎటువంటి స్పందన లేదు**

కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి గిరిజన చట్టాలను 1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ డూప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం అధికారుల అండతో కొనసాగుతున్నాయి పట్టించుకునే అధికారులు లేక లక్ష్మీదేవి పల్లి మండలంలో డూప్లెక్స్ బిల్డింగ్ అక్రమంగా కొనసాగుతున్నాయి గ్రామపంచాయతీ ఆఫీసులలో సెక్రటరీలను అడుగుతే నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారు చేసేదేమీ లేదు . పత్రిక విలేకరులు వెళ్లి తెలియజేసిన కానీ ఎటువంటి స్పందన లేదు డూప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణ లో పంచాయతీలో ఉన్నటువంటి ఇల్లు నమూనాను భూమి కొలతలను సర్వే నెంబర్లను అడిగిన గాని పట్టించుకుని పంచాయతీ సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా లక్ష్మీదేవి పల్లి మండలం ఎంపీ ఓ గా ఉండడంతో ఆయన ఆడిందే ఆట పాటిందే పాటగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగేటివి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారికి అండగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ పంచాయతీ సెక్రెటరీ ఎంపీఓ లపై చర్యలు తీసుకోవాలాని కోరుతున్న ప్రజలు గతంలో ఉన్న ఎంపీపీ ఓ ఐదు సంవత్సరాలుగా ఒకే మండలంలో పోస్టింగ్ ఉండడంతో అతను ఏదంటే అది జరుగుతుంది. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీ ఓ అధికారులు పంచాయతీ సిబ్బందితో మాట్లాడి లక్ష్మీదేవి పల్లి మండలం లో జరుగుతున్న అక్రమ నిర్మాణ లను గండి కొట్టకుండా ప్రభుత్వ అనుమతుల తో నిర్మాణాలను కొనసాగించాలని పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని ప్రజలు కోరుకుంటున్నారు గతంలో ఎంతగా అవినీతి జరుగుతుందో డూప్లెక్స్ బిల్డింగులు ఈ విధంగా రూపు దిద్దుకుంటున్నా యో ఎవరిని అడిగిన చెప్తారు డూప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణాలకు అండగా నిలిచేది మండల పంచాయతీ అధికారులే అనడంలో ఎటువంటి సందేహం లేదు నిర్మాణాలు ప్రచురించినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న దాఖలాలు లేకపోయింది నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటాము అంటూనే నిర్మాణాలు పూర్తాయి వారి గృహప్రవేశాలు దగ్గరుండి పూర్తి చేస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు ఇప్పటికైనా జిల్లా అధికారులు గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అధికారులు నిర్మిస్తున్న ఈ అక్రమ కట్టడాలను



ఆపివేయాలి లేదా కూర్చువేయాలి డూప్లెక్స్ బిల్డింగ్ అక్రమ నిర్మాణాలను మండల ఎంపీఓను పంచాయతీ సెక్రటరీ కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి మరల పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా అధికారులను కోరుతున్నారు. ఇంతటితో ఈ అక్రమ నిర్మాణాలు ఆపకపోతే గిరిజనులు నిర్మాణాలను అడ్డుకుంటామని ఇందాకైనా వెళ్లడానికి సిద్ధం అంటున్నారు

# సామాజిక సేవలో ముందుంటా: కోరపల్లి రాజేష్

**- చల్లగరిగలో క్రికెట్ టోర్నమెంట్ కు 5 వేల రూపాయల ప్రోత్సాహం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, చల్లగరిగ గ్రామంలో దసరా, దీపావళి పండుగల సందర్భంగా గ్రామ యువకులు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి కోరపల్లి రాజేష్ కార్యక్రమానికి హాజరై, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రూ.5,000 నగదుతో పాటు బహుమతిగా రూ.1,000 అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి, సామాజిక సేవలో మీ అందరితో పాటు నేను కూడా ఎల్లప్పుడూ ముందుంటాను" అని తెలిపారు. అనంతరం ఆయనను టోర్నమెంట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రై అశోక్ రెడ్డి, కుంభం క్రాంతి రెడ్డి, మాజీ సర్పంచ్ నోముల నాగరాజు, దామెర



రాజు, టోర్నమెంట్ అధ్యక్షుడు ఇంచర్ల రాకేష్ యాదవ్, పురాణం సంపత్, గొల్లపల్లి రాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, కొత్త శ్రీకాంత్, ఇంచర్ల తిరుపతి, వేణు గుండపు రెడ్డి రాజు, శ్రావణ్, అనిల్, దేవేందర్, శ్యామ్, నవీన్ తదితర యువకులు పాల్గొన్నారు. 43

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్,వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్**
**- సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**
**- మంత్రి అడ్లూరి చేతుల మీదుగా గ్రూప్ 2 అభ్యర్థులకు ఏఎస్ డబ్ల్యూ ఓ లుగా నియామక పత్రాలు అందజేత**

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, సీఎం అవలంబిస్తున్న ఫ్రెండ్లీ గవర్నమెంట్ పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులో గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులుగా నియమితులైన అభ్యర్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని ఎస్సీ డెవలప్మెంట్ అభివృద్ధి శాఖ మంత్రి కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక వేలాది మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని తదనుగుణంగా అధికారులు పనిచేయాలని గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమ కోసం క్రమశిక్షణతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి శ్రమిస్తే మీరు ఈ స్థాయికి వచ్చారని, ఉద్యోగులుగా మంచి పాలన అందించి ప్రభుత్వానికి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి అడ్లూరి అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి చదువుని ఇచ్చి మంచి భవిష్యత్తును ఇవ్వాలని మంత్రి కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బిఏఎస్) పథకానికి సంబంధించిన 25 శాతం నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇప్పించారని అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు 40% చార్జీలను 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి




దక్కుతుందని, సహకరించిన మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూఓ అధికారులకు అభినందనలు తెలిపారు. ఎస్సీడిడి సెక్రెటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూ ఓ అధికారులు గా నియమితులైన వారందరూ వృత్తి రీత్యా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, హాస్టల్ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని, ఇంతటితో ఆగకుండా గ్రూపు 1 అధికారులుగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎస్సిడిడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ తదితరులు హాజరయ్యారు. ఎస్ సి డి డి కమిషనర్ కార్యాలయ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ కార్యక్రమానికి స్వాగతం పలుకగా, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి వందన సమర్పణ చేశారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా మంత్రి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా నియమితులైన గ్రూప్ 2 అధికారులు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపి మంత్రి లక్ష్మణ్ ఆశీస్సులను తీసుకున్నారు.

# వెలుగుల పండుగగా దీపావళి

**- జరుపుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

దీపావళి పండుగ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి



ఉత్సాహభరితంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఇంటి వద్ద దీపాలను వెలిగించి, బాణాసంచా కాల్చి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజలతో కలిసి పండుగ జరుపుకుంటూ అందరితో సంతోషంగా మెలిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ %-% "దీపావళి వెలుగుల పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐక్యత నింపాలని కోరుకుంటున్నాను. చీకటి పై వెలుగు గెలిచిన ఈ పండుగ మన జీవితాల్లో కొత్త ఆశలు, అవకాశాలు తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను. మన సమాజంలో సౌహార్దం, ప్రేమ, అభివృద్ధి పరిమళాలు వ్యాపించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే, ప్రజలు సురక్షితంగా పండుగ జరుపుకోవాలని, పర్యావరణహిత ప్రమిదలు, బాణాసంచాలు వాడాలని సూచించారు. పరకాల నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీ నిధులతో ప్రజల దాహాన్ని తీర్చిన బిజెపి పార్టీ...

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరు



మోటారు గాంధీ విగ్రహం వద్ద గల జిపి వాటర్ ట్యాంక్ వద్ద బోరు మోటారు బిగించడం జరిగింది. అడగగానే ఎంపీ నిధుల నుండి 2 లక్షల రూ,, కేటాయించి బోర్లను మోటార్ల సామాగ్రిని సాంక్షన్ చేయడమే కాకుండా మండల అభివృద్ధి మరిన్ని నిధులు కేటాయిస్తానని కేంద్ర సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చినందున భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున మరియు గ్రామస్తులు తరపున ఎంపీ బండి సంజయ్ కుమార్ కి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు గంట అశోక్ నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు నరేష్ స్వామి హనుమాన్లు రాజేష్ స్వామి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అవినీతిపై విచారణ జరిపించాలి

**- రవాణా శాఖ సిబ్బంది ఆస్తులపై విచారణ చేపట్టాలి**
**- పాత్రదారులపైనే కాకుండా సూత్రధారుల పాత్రపై చర్యలు తీసుకోవాలి**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం: రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా శాఖలో బస్సులు, లారీలు, ఫిట్ నెస్ సర్టిఫికెట్, లైసెన్స్ లు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లు ఇలా ప్రతి పనికి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని, దీనికోసం ప్రత్యేక ప్రైవేటు వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరి ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు, ఏజెంట్లు వాసులు చేసి అధికారులకు డబ్బులు ముట్ట చెబుతారని, చెక్ పోస్ట్ ల వద్ద ఇసుక లారీలు, ట్రాక్టర్ లు కాసుల వర్షం కురిపిస్తున్నాయని, ఓవర్ లోడుతో వెళ్ళే వాహనాలకు రేట్ ఫిక్స్ చేసుకొని దందా కొనసాగిస్తున్నారని, నియోజకవర్గంలో నాయకులు చెప్పినట్టు ఇసుక లారీలకు, ట్రాక్టర్ లకు, స్కూల్ బస్సులకు రాయితీలు ఇస్తున్నారనేది బహిరంగ రహస్యమన్నారు. ప్రతి ఏటా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్ జారీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు, ఏజెంట్లు డబ్బులు వాసులు చేసి అధికారులకు ముట్ట చెబుతారని, పిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా చెక్ పోస్ట్ లపై దాడులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వీరి వెనుక ఉన్న సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా శాఖలోని అవినీతి తిమింగలాలు బయటకు రావాలంటే కిందిస్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి ఆస్తులపై, వారి బినామీల ఆస్తులపై విజిలెన్స్ అండ్ ఏన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బన్నీ, వినయ్, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల దోపిడీని అరికట్టండి

**- పాట కొట్టు పేరు తో ప్రజలను దోసుకు తింటున్న వ్యాపారులు**
**- వ్యాపారుల సిండికేట్ దోపిడిపై చర్యలు తీసుకోవాలి**
**- సామాన్య ప్రజానీకానికి అందు బాటులో ఉండే విధంగా ధరలను చర్యలు చేపట్టాలి**
**- తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి**

మణుగూరు, అక్టోబర్ 21 :మున్సి పాలిటీ పరిధిలోని కూరగాయ దుకాణాల వ్యాపారులు అధిక ధరల తో ప్రజలను జలగల దోసుకుంటున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూరగాయ దుకాణాలలో వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తాహసిల్దార్ అద్దంకి. నరేష్, మున్సిపల్ కమిష నర్ ప్రసాదు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మండలంలో కొందరు దుకాణదారులు, కూరగాయల వ్యాపారస్తులు పాట కొట్టు పేరుతో అధికరేట్లకు కూరగాయలను విక్రయిస్తున్నారని, ప్రజలను అడ్డంగా దోచుకొని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణ దారులు ఇష్ట రాజ్యాంగ అధిక రేట్లతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. తక్షణ మే అధికారులు వ్యాపారస్తుల ఆర్థిక దోపిడీని నిలవరించాలని, ధరల నియంత్రణ చట్టం అమలు పరచాలని, వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచాలని, డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే వి ధంగా



చర్యలు తీసుకోవాలని కోరారు.

# దీపావళి పర్వదినం సందర్భంగా పాత పాల్వంచ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన దీప సేవలో పాల్గొన్న -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



దీపాల పండుగ దీపావళి పర్వదిన సందర్భంగా పాత పాల్వంచలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు తోపాటు సోమవారం రాత్రి, దీపసేవ, నిర్వహించారు. దేవాలయం పూజారి దాసోజు సతీషాచార్యులు, వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. భక్తులకు బహుమతులు పంపిణీ చేసిన కొత్వాల: దీపసేవ, లో పాల్గొన్న ఏడుగురు మహిళా భక్తులకు బహుమతులుగా చీరలను కొత్వాల, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రతి ఇంట దీపాలు పెట్టే పండుగ దీపావళి, అని చీకటిని తరిమికొట్టి ప్రజలందరి జీవితాల్లో వెలుగులను సరికొత్త కాంతులు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, ముదిగొండ శ్రీనివాసరావు, పాశం నాసరయ్య, పెద్దింటి రాంబాబు, పాశం నరసింహారావు, గూడపాటి ప్రసన్న, ముత్యాల కృష్ణవేణి, కట్ట కృష్ణకుమారి, ఆవుల శైలజ, రాణి అరుణ, పద్మ, పుష్పావతి, రమ్యశ్రీ వీర రాఘవమ్మ, సూర్యకాంతం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైద్యనాథేశ్వర దర్శనంతో ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మార్త రమేష్



గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని ప్రాచీన శ్రీ గంగాభవాని సమేత వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో నిమ్స్ అనుసంధానాధికారి డాక్టర్ మార్త రమేష్ సోమవారం ప్రత్యేక దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఆలయ అర్చకులు భాగవతుల ఉమామహేశ్వర శర్మచే వేదమంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందజేసి, ప్రత్యేక ఆశీర్వాదం చేశారు. తరువాత డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, "దీపావళి పండుగ వెలుగుల పండుగ. చీకట్లను పారద్రోలుతూ ప్రతి మనసులో ఆశ, ఆనందం నింపే ఈ పర్వదినం ప్రతి ఇంటా సుఖశాంతులు, ఐశ్వర్యం నింపాలని మనసారా కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే రైతుల పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి, అమ్మవార్ల దర్శనం పొందారు.

# ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం: కరీంనగర్‌లో ఫ్లాగ్ డే నిర్వహణ



**ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం: కరీంనగర్‌లో ఫ్లాగ్ డే నిర్వహణ**
**- నక్సల్స్ ప్రభావ ప్రాంతంగా ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో**
**విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 47 మంది అధికారులకు నివాళులు.**

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారంనాడు 'ఫ్లాగ్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఐఏఎస్ హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఐఏఎస్ మాట్లాడుతూ, పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు.పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు.దేశవ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని కమీషనర్ పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన పోలీస్ కమీషనర్, వారి సేవలను కొనియాడి, వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు లతో పాటు కమీషనరేటులోని పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాకు 56,428 అభ్యాస దీపికలు



పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర విద్యా పరిశోధన అభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాకు 56,428 అభ్యాస దీపికలను పంపిణీ చేసింది. వీటిని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇటీవల పంపిణీ చేశారు. గణితం, భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల అభ్యాస దీపికలను విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో చదివించనున్నారు.

# సంగారెడ్డిలో భారీ వర్షం, జనజీవనం స్తంభించింది

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు పట్టణ పరిసర ప్రాంతాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మధ్యాహ్నం వేళ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ ఆకస్మిక వర్షం వల్ల రోడ్లు, వీధులు జలమయమయ్యాయి, జనజీవనం స్తంభించింది

# నేడు ఉపాధ్యాయులకు శిక్షణ: డీఈఓ



జిల్లాలోని నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్లలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్, సోషల్ బోధిస్తున్న ఉపాధ్యా యులకు డిజిటల్ లెర్నింగ్ పైన శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. డీఈఓ మాట్లాడుతూ.. సూచించిన కేంద్రాలలో శిక్షణకు ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలని సూచించారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం.పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్

**- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత,ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని,ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి,ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇదని తెలిపారు.ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు,దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు.అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు.పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శన%శీ%.పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు.అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ గార్లతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్,డిఎస్పీలు చంద్రభాను,రెహమాన్,మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకం కలిసిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసిన మన జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు . ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చెయ్యాలని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినారు

# మానవత్వం చాటుకున్న కూటమి నేతలు



కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామం నుండి గుబ్బలమంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లే మార్గ మధ్యంలో గతం లో కురిసిన భారీ వర్షాలకి రోడ్డు మొత్తం కుంగి పోయింది. అధికార పార్టీ దృష్టికి తీసుకు వెళ్లిన సరే ఫలితం లేకపోవడంతో వాహన దారులకు ఇబ్బంది కలగుతుందని రాబోయో ఎన్నికల్లో కూటమి సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి మల్లం రామకృష్ణ టీడీపీ మండల లీడర్ బ్రహ్మేంద్ర రావు. వాహన దారులకి ఇబ్బంది కలగకూడదని తమ సొంత ఖర్చులతో రోడ్డు మార్గాన్ని మార్గ మధ్యంలో ఉన్న గుంతలని పూడ్చి చిన్న చిన్న మారమ్మతులు చేయడం జరిగింది. ఇదే కాకుండా వినాయకపురం పంచాయతీలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సరే ముందుండి నిలబడతాం అనే భరోసాని ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో మల్లం రామకృష్ణ జనసేన పార్టీ అశ్వరావుపేట మండల ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం నాయకులు ఉప్పల బ్రహ్మేంద్రరావు అశ్వరావుపేట మండల కార్యదర్శి ఉప్పల నాగప్రసాద్ వినాయకపురం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ పొట్ట జోగారావు మడకం అశోక్ గఆళ్ల గణేష్ రాజేష్ జోగారావు రవి పాల్గొన్నారు.


# 100% ఉత్తీర్ణత




కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన బీఈడీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ 2025 ఫలితాలలో స్థానిక మథ ర్ థె రిస్సా బీఈడీ కళాశాలలో 100% ఉత్తీర్ణతను సాధించి ఏజెన్సీలో అగ్రగామిగా నిలబడ్డది 50 మంది పరీక్షల కి హాజరు కాగా 21 మంది డిస్ట్ర%శీ%క్షన్ 28 మంది ఫస్ట్ క్లాసులో01 విద్యార్థి సెకండ్ క్లాసులో ఉత్తీర్ణతను సాధించారు ఈ ఫలితాలలో కళాశాల నుండి బోడ శిరీష,బోడ పల్లవి, మేకల సాయి ప్రీతికలు మొదటి ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారు వీరందరినీ కళాశాల డైరెక్టర్,టి రమణ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం వీరందరినీ అభినందించారు

# మడాక్ ఫిల్మ్స్ థామా
## రొటీన్‌కు భిన్నంగా సాగిన మూవీ

'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక హారర్ యూనివర్స్‌ను సృష్టించుకుంది ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్. ఇప్పుడీ హారర్ యూనివర్స్‌లోకి రష్మిక - ఆయుష్మాన్ ఖురానాలను తీసుకొచ్చి 'థామా సినిమాను తీర్చిదిద్దింది. అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఆమె బేతాళ జాతి పుట్టుక వెనకున్న కారణమేంటి? ఏ తప్పు చేయడం వల్ల యక్షాసన్ దశాబ్దాలుగా గుహలో బందీగా ఉండాల్సి వచ్చింది? తను బయటకి వచ్చాక ఏం జరిగింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ. మన జానపదాల్లో ఎన్నో బేతాళ కథలున్నాయి. కాకపోతే ఆ జాతి నేపథ్యమేంటి? అదెలా ఆవిర్భవించింది? అన్నది ఎవరికీ పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. ఈ పాయింట్‌ను ఆధారం చేసుకునే ఓ ఫిక్షనల్ హారర్ ఫాంటసీ కథను సిద్ధం చేసుకుంది ఈ చిత్ర బృందం. అయితే ఇది హారర్ జానర్‌లో సాగే చిత్రమైనా దీంట్లో భయం కన్నా ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఆద్యంతం ఓ విభిన్నమైన ప్రేమకథను చూస్తున్న అనుభూతినే పంచుతుంది. దేశంపై దండెత్తడానికి వచ్చిన అలెగ్జాండర్‌ను బేతాళ నాయకుడు యక్షాసన్ అంతమొందించే హారర్ సీక్వెన్స్‌తో సినిమాని ఆరంభించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వెంటనే హీరో పరిచయ సన్నివేశాలతో కథను వర్తమానంలోకి తీసుకొచ్చాడు దర్శకుడు. ఎలుగుబంటి దాడి నుంచి హీరోను కాపాడే ఎపిసోడ్‌తో రష్మిక పాత్రని కథలోకి తీసుకొచ్చిన




తీరు.. ఆ తర్వాత వాళ్లిద్దరికీ మధ్య చిగురించే ప్రేమకథ రొటీన్ రొమాంటిక్ లవ్‌ట్రాక్‌లాగే అనిపిస్తాయి. హీరోని బేతాళ జాతి బందీ చేయడం.. వాళ్లు అతన్ని యక్షాసన్‌కు ఆహారంలా గుహలోకి పంపడం.. అక్కడ తనకెదురయ్యే అనుభవాలు ఉత్సుకతరేకెత్తిస్తాయి. నాయకా నాయికలిద్దరూ అక్కడి నుంచి తప్పించుకుని జనజీవనంలోకి వచ్చినప్పటి నుంచి కథలో నవ్వులు మొదలవుతాయి. ముఖ్యంగా తడ్కా బేతాళిని అని.. రక్తం తాగుతుందని తెలిశాక.. ఆ విషయం ఇంట్లో వాళ్లకు తెలియకుండా దాచి పెట్టేందుకు హీరో పడే తిప్పలు ఫన్నీగా ఉంటాయి. ఇక రౌడీలకు బుద్ధి చెప్పే క్రమంలో బేతాళినిగా రష్మిక విజృంభించే తీరు.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిరేకెత్తించేలా చేస్తాయి. ఓవైపు హీరో కూడా బేతాళుడిగా మారడం.. మరోవైపు అతన్ని పట్టుకునేందుకు బేతాళ జాతి వ్యక్తులు రంగంలోకి దిగడం.. మరోవైపు రష్మిక చేసిన ఓ తప్పు వల్ల గుహలో బందీగా ఉన్న యక్షాసన్ బయటకు రావడం కథలో సంఘర్షణని రెట్టింపు చేస్తాయి. ఇక ఈ కథలోకి భేడియాగా వరుణ్ పాత్రను తీసుకొచ్చిన తీరు.. ఆ పాత్రకు హీరోకి మధ్య ముడిపెట్టిన వైరం థ్రిల్ పెంచేలా ఉంటాయి. ఈక్రమంలోనే తను దేవీ అనుగ్రహంతో థామాగా మారడం కాస్త సినిమాటిక్‌గా ఉంటాయి. మొత్తంగా కథ గమ్మత్తుగా మొదలై గమ్మత్తుగా ముగియడం విశేషం. రష్మక, ఆయుష్మాన్ ఖురానాలు పోటీపడి నటించారు.




# నవీన్ పోలిశెట్టి...
## అనగనగా ఒక రాజు

జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు పల్లెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.
రాజ్-డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.



# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు
## - పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా
## నటి రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు.
'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు.

# శృతి మించుతున్న సోషల్ మీడియా
## హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు







సోషల్ మీడియ అప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లోకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా? అని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.